మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 92
పేజీలు : 3
గురువారం 23.10.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



జర్నలిజం ఉచిత శిక్షణ
టీ మీడియా (తెలుగు మీడియా) డిజిటల్ ఆధ్వర్యంలో జర్నలిజం వృత్తి శిక్షణ తరగతులు వారం (07) రోజులు పాటు రోజుకు గంట ఖమ్మంలో నిర్వహించబడును.
సిలబస్ : సమాచర సేకరణ, వార్త రచన, పని పద్దతులు
కనీస విద్యార్హత ఇంటర్ :
ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా 8919710365 కి వాట్సాప్ చేయగలరు.
నోట్ ఎటువంటి ఫోన్ చేయవద్దు, శిక్షణ స్థలం, తేదీ తరువాత తెలియజేస్తాము.
ఇట్లు
టీ మీడియా కుటుంబం

## రవాణా శాఖ
# చెక్ పోస్టులు మూసివేయాలి







- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాలు
- రూ.10 లక్షలు సమర్పయామి

**టీ మీడియా, అక్టోబర్ 22 ,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రవాణా శాఖకు సంబంధించిన అన్ని చెక్ పోస్టులను తక్షణం మూసివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రవాణా కమిషనర్ డీటీఓలకు ఆదేశాలు విడుదల చేశారు. మరోవైపు ఏసీబీ అధికారి పేరుతో ఓ ఆర్టీఏ అధికారికి ఫోన్ చేసి బెదిరించిన కేటుగాడు ఏకంగా 10 లక్షలు కాజేశాడు. ఆ డబ్బంతా ఆన్లైన్ ద్వారా ట్రాన్స్ఫర్ చేయించుకుని దర్జాగా దోచేశాడు.. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా రవాణా అధికారులు (డీటీఓ) స్వయంగా చెక్ పోస్టుల వద్ద ప్రస్తుతం ఉన్న బోర్డులను, బారికేడ్లను తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షించి, చెక్ పోస్టులు మూసి వేయబడినట్టుగా కొత్త బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.చెక్ పోస్టుల వద్ద విధుల్లో సిబ్బంది ఎవరూ లేకుండా తక్షణమే ఉపసంహరించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో చెక్ పోస్టులను సూచిస్తూ ఉన్న బోర్డులు, బారికేడ్లను తక్షణం తొలగించాలని డీటీఓలకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ తొలగింపు ప్రక్రియను మొత్తం వీడియో తీసి దాన్ని భద్రపరచాలని చెప్పారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, ఫర్నీచర్, ఇతర సామగ్రి, కంప్యూటర్లు, ఇతర వస్తువులను తక్షణం డీటీఓ కార్యాలయాలకు తరలించాలని, అలాగే పరిపాలనకు సంబంధించిన రికార్డులు, క్యాష్ బుక్స్, రిసిప్టులు, చాలాన్లను అన్నింటినీ డీటీవో కార్యాలయంలో భద్రపరచాలని ఆదేశించారు.ఇంతకాలం చెక్ పోస్టులు నిర్వహించిన స్థలాల్లో వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా పేర్కొన్నారు. చెక్ పోస్టులను మూసివేసినట్టుగా, సిబ్బందిని రీడిప్లాయ్ చేసినట్టు, రికార్డులను భద్రపరిచిన విషయాలన్నింటిపైనా బుధవారము సాయంత్రం 5 గంటలలోపు నివేదిక అందించాలని డీటీఓలను ఆదేశిస్తూ రవాణా శాఖ కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### ఏసీబీ అనగానే..
## రూ.10 లక్షలు సమర్పయామి




మహా మాయగాళ్లు ఈ మోసగాళ్లు.. ఏసీబీ అధికారి పేరుతో ఓ ఆర్టీఏ అధికారికి ఫోన్ చేసి బెదిరించిన కేటుగాడు ఏకంగా 10 లక్షలు కాజేశాడు. ఆ డబ్బంతా ఆన్లైన్ ద్వారా ట్రాన్స్ఫర్ చేయించుకుని దర్జాగా దోచేశాడు.. ఏసీబీ అధికారి పేరు చెప్పగానే గజగజా వణికిపోయి పది లక్షల రూపాయలు సమర్పించుకున్న ఆ ఆర్టీఏ అధికారి నిండా మునిగిన తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘరానా దోపిడీ ఘటన వరంగల్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జరిగింది.. జైపాల్ రెడ్డి అనే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరంగల్ లో ఇంచార్జ్ ఎం.వీ.ఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారం రోజుల క్రితం ఈ అధికారికి ఓ వ్యక్తి ఫోన్ చేసి మీపై ఏసీబీ కార్యాలయానికి ఫిర్యాదు వచ్చిందని బెదిరించాడు.ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని.. ఆర్టీఏ కార్యాలయంలో అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నావంటూ బెదిరించాడు.. సెటిల్ చేసుకుంటే %ఞూ% గారు వదిలేస్తారు.. లేదంటే తెల్లవారే లోపు నీపై దాడులు ఉంటాయని వణుకు పుట్టేలా చేశాడు. మచ్చుకు కొన్ని విషయాలను చెప్పి ఆ రవాణాశాఖ అధికారి వణికి పోయేలా చేశాడు.. దీంతో హడలెత్తిపోయిన ఎం.వీ.ఐ జైపాల్ రెడ్డి మొత్తం మూడు దఫాలుగా డబ్బు ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేశాడు.. మొదట రెండు లక్షల రూపాయలు సమర్పించుకున్న ఎంవీఐ మరుసటి రోజు మరో 8,20,000 రూపాయలు బదిలీ చేశాడు..అయితే.. 9886826656, 9880472272 నెంబర్ల నుండి ఫోన్ కాల్స్ వచ్చాయి.. డబ్బు లూటీ అయిన తర్వాత మేల్కొన్న సదరు రవాణా శాఖ అధికారి సహచర సిబ్బందికి విషయం తెలియపరిచాడు. ఆ నెంబర్లు పరిశీలించిన తర్వాత ఇది సైబర్ క్రైమ్ మోసగాళ్ల పని అని గుర్తించారు. అనుమానం రావడంతో వరంగల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.. ఏసీబీ సిబ్బంది ఎవరు ఇలా ఫోన్ చేయరని హెచ్చరించడంతో బాధిత రవాణాశాఖ అధికారి మోసపోయానని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిల్స్ కాలనీ %ూా% లో ఈ ఘటనపై ప్రస్తుతం కేసు నమోదైంది.రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల ఆర్టీఏ చెక్ పోస్టుల్లో జరుగుతున్న మోసాలపై ఏసీబీ అధికారులు దృష్టిసారించారు. అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆర్టీఏ అధికారుల అవినీతిని గుర్తించారు.. ఈ క్రమంలో ఏసీబీ అధికారుల పేరు చెబితేనే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు వెన్నులో వణుకు పుడుతోంది..సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన విషయం ఇతరులకు తెలియకుండా. గుట్టుగా ఉంచేందుకు ఆర్టీఏ అధికారులు యత్నించారు.. మిల్స్ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు కథ బయటపడింది.. పోలీసుల విచారణలో ఏం తేలుస్తారో..! ఆ మోసగాళ్లను ఎలా పసిగడతారో చూడాలి..

---

### రెండేళ్లలో....
# ఉస్మానియా నిర్మాణం పూర్తి



- సీఎం రేవంత్‌రెడ్డి
- పనుల పురోగతిపై సమీక్ష

**టీ మీడియా, అక్టోబర్ 22 ,హైదరాబాద్ బ్యూరో :** ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై రేవంత్ రెడ్డి తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**పదిరోజులకో సమావేశం**

అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకు ఒకసారి సమావేశమై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

ట్రాఫిక్ ఇబ్బందులు రావొద్దు : ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యాక అక్కడ బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని రేవంత్ రెడ్డి పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆస్పత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం సూచించారు.

**వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలి**

హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మిస్తున్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలలకు ప్రతీ నిర్మాణానికి ఒక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ అధికారి నిర్మాణాలను 24 గంటలు పర్యవేక్షించేలా పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించాలని సూచించారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు వి కా న్ రా జ్, క్రిస్టియానా, ఇలంబర్తి, ముషారఫ్ అలీ ఫరూఖీ, హరిచందన తదితరులు పాల్గొన్నారు.

**26.30 ఎకరాల్లో ఆసుపత్రి నిర్మాణం**

ఉస్మానియా జనరల్ ఆసుపత్రి నూతన భవనానికి జనవరి 31న సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ మైదానంలో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.ఈ కొత్త ఆసుపత్రి భవనం 2 వేల పడకలతో 26.30 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. రూ.2,400 కోట్లతో 14 అంతస్తుల్లో భవనాన్ని నిర్మిస్తున్నారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాల్లో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆసుపత్రిలో రోబోటిక్ సర్జరీలు చేపట్టే విధంగా సౌకర్యాలు కల్పించనున్నారు. నూతన ఆసుపత్రి రావడంతో 20 శాతం వైద్యుల సంఖ్య పెరగనుంది. రోజూ దాదాపు 5 వేల మందికి ఓపీ సేవలందించేలా అభివృద్ధి చేయనున్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ కేంద్రంగా ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం నిర్మాణం కానుంది.




# పెట్టుబడులే లక్ష్యంగా పర్యటన

## యూఏఈలో సీఎం చంద్రబాబు

**టీ మీడియా, అక్టోబర్ 22, అమరావతి :** రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అలుపెరుగని కృషి చేస్తోంది. ఏపీకి పరిశ్రమలను తీసుకురావడమే ప్రధాన అజెండాగా సీఎం చంద్రబాబు నేటి నుంచి 3 రోజుల పాటు దుబాయ్‌లో పర్యటించనున్నారు. విశాఖలో వచ్చే నెల 14, 15 తేదీల్లో జరిగే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించనున్నారు. 3 రోజుల పర్యటనలో మొత్తంగా 25 సమావేశాల్లో చంద్రబాబు భాగం కానున్నారు.విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయడమే లక్ష్యంగా దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ప్రతినిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఈ మేరకు గతంలో సింగపూర్‌లో ముఖ్యమంత్రి బృందం పర్యటించింది. మంత్రి లోకేశ్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తుండగా సీఎం చంద్రబాబు నేడు దుబాయ్‌కు ప్రయాణమవుతున్నారు. నవంబరు 14, 15 తేదీల్లో 2 రోజుల పాటు నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం దుబాయ్‌లో సీఎం చంద్రబాబు రోడ్‌షో నిర్వహించనున్నారు. పర్యటన చివరి రోజున దుబాయ్‌లో ఏపీ ఎన్?ఆర్?టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొననున్నారు.దుబాయ్ చేరుకున్న తొలిరోజు నుంచే పారిశ్రామికవేత్తలతో భేటీలు నిర్వహించనున్నారు. 3 రోజుల పర్యటనలో వీలైనంత ఎక్కువ మంది పారిశ్రామికవేత్తలను కలిసేలా చంద్రబాబు పర్యటన సాగనుంది. ప్రభుత్వ ప్రతినిధులతో 3, పారిశ్రామిక వేత్తలతో 14 వన్ టు వన్, 2 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 సైట్ విజిట్స్, మీడియా ఇంటర్వ్యూలు 2, సీఐఐ పీఎస్ రోడ్ షో 1, తెలుగు డయాస్పోరా ఒకటి సహా మొత్తం 3 రోజుల పాటు 25 సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనేలా షెడ్యూల్ రూపొందించారు.

# కుంగిన హెలిప్యాడ్
## రాష్ట్రపతి తప్పిన ప్రమాదం







**టీ మీడియా, అక్టోబర్ 22 , కేరళ :** శబరిమల అయ్యప్ప దర్శనం కోసం కేరళ వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండ్ అవుతుండగా, హెలిప్యాడ్ ఉ న్న ట్టుం డి కుంగిపోయింది. ఈ ఘటనలో రాష్ట్రపతికి ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. తిరువనంతపురం నుంచి బుధవారం ఉదయం పథనంథిట్టకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హెలికాప్టర్‌లో చేరుకున్నారు.

**రోడ్డు మార్గంలో పంబకు**

అయితే హెలికాప్టర్ రాజీవ్ గాంధీ ఇందౌర్? స్టేడియంలో దిగుతుండగా కొత్తగా నిర్మించిన కాంక్రీట్ హెలిప్యాడ్ ఒక్కసారిగా కుంగిపోయింది. దీంతో హెలికాప్టర్ చక్రం అందులో ఇరుక్కుపోయింది. వెంటనే అప్రమత్తమైన అక్కడ భద్రతా సిబ్బంది రాష్ట్రపతిని సురక్షితంగా హెలికాప్టర్ నుంచి దించారు. ఆమెకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకున్నారు. అనంతరం ఆమె రోడ్డు మార్గంలో పంబకు వెళ్లారు.

**హెలికాప్టర్?ను తోస్తున్న అధికారులు**

హెలికాప్టర్ చక్రాన్ని బయటకు తీసేందుకు పలువురు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది. దాన్ని తోస్తున్న చిత్రాలు వెలుగులోకి వచ్చాయి. వాస్తవానికి రాష్ట్రపతి హెలికాప్టర్ పంబ సమీపంలోని నీలక్కల్ వద్ద దిగాల్సి ఉంది. ప్రతికూల వాతావరణం కారణంగా చివరి నిమిషంలో ల్యాండింగ్ ప్రదేశాన్ని స్టేడియంకు మార్చారు. అప్పటికప్పుడు హడావుడిగా కాంక్రీట్‌తో హెలిప్యాడ్ నిర్మించినా అది పూర్తిగా ఎండిపోలేదు. అందువల్లే హెలికాప్టర్ చక్రం దిగిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు.

**బరువును మోయలేక కుంగిపోయింది**

"ప్రమాదంలో హెలికాప్టర్‌ను ల్యాండ్ చేయాలని చివరి నిమిషంలో నిర్ణయించారు. అందువల్ల మంగళవారం రాత్రే ఇక్కడ హెలిప్యాడ్‌ను నిర్మించారు. దీంతో కాంక్రీట్ పూర్తిగా ఎండిపోలేదు. బుధవారం ఉదయం హెలికాప్టర్ దిగిన తర్వాత ఆ బరువును మోయలేక కుంగిపోయింది" అని చెప్పారు.

**ఇరుముడితో శబరిమలకు ముర్ము**

అయితే పంబ చేరుకున్న రాష్ట్రపతి ముర్ము అక్కడి నుంచి ఇరుముడితో శబరిమల అయ్యప్ప సన్నిధానానికి చేరుకున్నారు. అయ్యప్పను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇప్పుడు తిరువనంతపురానికి తిరిగి వచ్చి, గురువారం రాజ్‌భవన్‌లో మాజీ రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

**అయ్యప్పను దర్శించుకున్న ముర్ము**

వర్కలలోని శివగిరి మఠంలో శ్రీనారాయణ గురు మహాసమాధి శతాబ్ది ఉత్సవాలను ప్రారంభిస్తారు. అనంతరం కొట్టాయం జిల్లా పాలలోని సెయింట్ థామస్ కళాశాల ప్లాటినం జూబిలీ ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. అక్టోబర్ 24వ తేదీన ఎర్నాకుళంలోని సెయింట్ థెరిసా కళాశాల శతాబ్ది వేడుకలకు హాజరై తన కేరళ పర్యటనను ముగిస్తారు. కేరళ పర్యటనలో రాష్ట్రపతి ముర్ము ఉండడంతో పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేశారు అధికారులు. ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఇప్పటికే ప్రకటించారు. ద్రౌపదీ ముర్ము మొత్తం నాలుగు రోజుల పాటు కేరళలో పర్యటించనున్నారు.అయితే ఇటీవల ద్రౌపదీ ముర్ము శ్రీశైలం వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శ్రీశైలం చేరుకున్న రాష్ట్రపతికి రత్నగర్భ గణపతి స్వామిని ముందుగా దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్రపతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చన చేశారు. మల్లికా గుండంలో ప్రతిబింబించే ఆలయ విమాన గోపురాన్ని ద్రౌపదీ ముర్ము దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.



## పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

**టీమీడియా,అక్టోబర్22, వెల్గటూర్:**ప్రాథమిక పశు వైద్యాధికారి డాక్టర్ పి.శ్రీప్రియ ఆధ్వర్యంలో మండలంలోని పాషిగామ గ్రామంలో 75ఆవులు,72 గేదెలకు ఉచితంగారోగ నిరోధక గాలికుంటు నివారణ టీకాలను వేశారు.ఈ కార్యక్రమంలో బరుపట్టి ఐలయ్య,గోపతి జనార్ధన్, రామయ్య,వెంకటి, మల్లేష్,మహేందర్, సత్తయ్య,తిరుపతి పశు వైద్య సిబ్బంది వివి నాగరాజు,ఓఎస్ నారాయణ,రాంకుమార్, చంద్రయ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.



## కె. జి.బి.వి ని తనిఖీ చేసిన కలెక్టర్

**టీ మీడియా, అక్టోబర్ 22 ,దేవరకద్ర:** దేవరకద్ర మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్. ముందుగా పాఠశాలలో ఆవరణను పరిశీలించి. పాఠశాల ఆవరణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం కు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని ఆదేశించారు.10 వ తరగతి తెలుగు మీడియం తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ, ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేజీబీవీలో ఉన్న తరగతి గదులను, కంప్యూటర్ లాబ్ వంట గదులను, స్టోర్ రూమ్, తనిఖీ చేశారు. కేజీబీవీ స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి వస్తువుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. సాంబార్లో సొరకాయ, క్యారెట్ లేకుండా , నీళ్ల లాగా చేయడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఫుడ్ కమిటీ ప్రతి రోజు పరిశీలించాలనిమెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.మెనూ పాటించక నాణ్యమైన భోజనం అందించక నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి మాలధారణ

**టీ మీడియా, అక్టోబర్ 22, పెబ్బేరు :**బుధవారంధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాస మొదటి రోజు పురస్కరించుకుని అయ్యప్ప స్వాములు 60 మంది అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరించారు. ఈరోజు నుంచి (41 రోజులు) మండలకాలం పాటు అయ్యప్ప స్వాములు కఠినమైన దీక్షలో ఉంటూ తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత తల స్నానాలు ఆచరించి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఏకభుక్తం తో భిక్ష స్వీకరిస్తారు మాలధారణ వేసిన స్వాములు గురుస్వామికి అనుసంధానంలో ఉంటూ స్వామివారి సేవలు చేస్తూ నిత్యం అయ్యప్ప స్వామి నామస్మరణ స్మరిస్తూ మండల కాలం పాటు దీక్ష కొనసాగించాలని ఆలయ ప్రధాన అర్చకులు నారాయణదాసు గోపి గురు స్వామి తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గురు స్వాములైన వెల్డింగ్ శ్రీనివాసులు కర్నాటి శ్రీనివాసులు మేకల ఎల్లయ్య కార్పాకుల వెంకట్రాములు ప్రదీప్ గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక చేయూత

**టీ మీడియా, అక్టోబర్ 22, పెబ్బేరు:** తొమాలపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి శాంతన్న అనారోగ్యం తో బాధ పడుతూ హైదరాబాద్ లో చనిపోవడం జరిగింది అట్టి వ్యక్తి కి దహన సంస్కారాల నిమిత్తం మాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారి ఆదేశాల మేరకు మేఘన అభయ హస్తం కింద మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ చేతుల మీదుగా 5000 వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందిచడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ గ్రామ అధ్యక్షులు బోరింగ్ శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు రంగన్న యాదవ్ చంటి మొగులన్న ముష్టి శ్రీనివాసులు కె రాముడు శ్యామ్ సుందర్ గ్రామ యువజన అధ్యక్షులు జి శివ కుమార్ ఆశోక్ అడివన్న ఆశోక్ చిన్న మసన్నకొండన్న సర్కారు బోయ వెంకటయ్య రాముడు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అవుట్ పోస్ట్ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**టీ మీడియా, అక్టోబర్ 22, అమరచింత :**జూరాల ప్రాజెక్టు పరిసర ప్రాంతంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి, అక్కడ నిర్మాణంలో ఉన్న జూరాల ప్రాజెక్టు పోలీసు అవుట్ పోస్ట్ పనులను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూరాల



ప్రాజెక్టు వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో ప్రజల భద్రత మా ప్రధాన ధ్యేయం.ఈ అవుట్‌పోస్ట్ ప్రజలకు భరోసా చిహ్నం, పోలీసులకు సేవా కేంద్రం కావాలని నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదు.భవనం బలంగా, ఆధునిక సదుపాయాలతో, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కాంట్రాక్టర్‌కి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఎస్పీ గారు సూచించారు. భవిష్యత్తులో ఈ అవుట్‌పోస్ట్ ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎస్పీ పరిశీలన కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, స్వాతి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా... గంజాయి విక్రయాలు



## మత్తులో జోగుతున్న మైనర్లు

**టీ మీడియా , అక్టోబర్ 22 , ఏలూరు :** పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం ఏలూరు నగరంలో గంజాయి కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ దొరకటంతో యువత పెడదారి పడుతున్నారు. ముఖ్యంగా మైనర్లు దీనికి బానిసలు అవుతున్నారు. ఏలూరులోని శివారు ప్రాంతాలు గంజాయి విక్రయాలకు అడ్డాగా మారాయి. కొంత మంది వేరే ప్రాంతాల నుంచి గుట్టుగా గంజాయి తీసుకు వచ్చి జిల్లాలో విక్రయాలు చేస్తున్నారు. రహస్యంగా స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. వారం రోజుల కిందట బీడీ కాలనీ శివారు ప్రాంతంలో పొదలచాటున ఇద్దరు మైనర్లు గంజాయి కాలుస్తున్నారు. వారిని గ్రామీణ పోలీసులు గుర్తించారు. వారిద్దరూ విద్యార్థులు. వారిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి ఎక్కడ కొనుగోలు చేశారని ఆరా తీశారు. వారికి విక్రయించిన ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు. మైనర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పోలీసులు ఈ ఆపరేషన్?ను డ్రోన్ కెమెరాల ద్వారా నిర్వహించారు.ఇదే విధంగా నెల రోజుల కిందట ఏలూరు మినీ బైపాసులోని ఓ కల్యాణ మండపం సమీపంలో గంజాయి కలిగి ఉన్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద 2.9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిలో ఇద్దరు మైనర్లు ఉన్నారు.డ్రోన్ల ద్వారా నిఘా: ఈ మధ్య కాలంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునేందుకు పోలీసులు డ్రోన్ల ద్వారా నిఘా పెట్టారు. ఈ క్రమంలో బీడీ కాలనీ శివారు ప్రాంతంలో కొందరూ యువత తచ్చాడుతున్నట్లుగా గుర్తించారు. దాంతో క్రమం తప్పకుండా అక్కడే నిఘా పెట్టారు.నిత్యం కొంతమంది వెళ్లి రావటాన్ని గమనించారు. దీంతో రెక్కీ నిర్వహించారు. పోలీసులు ఇటీవల ఇద్దరిని అరెస్టు చేశారు. నిర్మానుష్య ప్రాంతంలో పొదల చాటున ఈ తంతు నిర్వహిస్తున్నారు. ఇక్కడే కాకుండా మినీ బైపాసు, తంగెళ్లమూడి జంగారెడ్డిగూడెం రూటు, కొత్తూరు రోడ్డు, ఆశ్రం పరిసర ప్రాంతాల్లో ఈ గంజాయి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.

### విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాం:

'నగరంలో గంజాయి కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు గట్టి నిఘా పెట్టాం. విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాం. అనుమానిత ప్రాంతాల్లో నిరంతరం డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తున్నాం. వాటి ద్వారా గుర్తించి కొంతమందిని అరెస్టు చేశాం. గంజాయి మూలాలను అరికట్టేందుకు లోతుగా దర్యాప్తు చేస్తున్నాం.' – శ్రావణ్ కుమార్, ఏలూరు డీఎస్పీ

### అవలీలగా చేతులు మారుతున్న సరకు:

గంజాయి దొరుకుతున్న ప్రాంతాల్లోనే యువత తచ్చాడుతున్నారు. 16, 17 సంవత్సరాలు ఉన్న మైనర్‌లు కూడా అక్కడకు చేరుకుంటున్నారు. వీరిలో విద్యార్థులే అధికంగా ఉన్నారు. ఆ ప్రాంత పరిసరాలకు వెళ్లగానే కొందరూ అక్కడకు వచ్చి, వీళ్ల చేతికి పొట్లాలు ఇచ్చి డబ్బులు తీసుకుంటున్నారు. ఆ పొట్లాలు తీసుకున్న యువత అక్కడ పొదల చాటుకు వెళ్లి గంజాయి కాలుస్తున్నారు. మినీ బైపాసులో గ్రీన్‌సిటీ దాటాక రోడ్డు పక్క కొన్ని దుకాణాల వద్ద పెద్ద ఎత్తున యువత ఉంటున్నారు. వీళ్లు అక్కడ సిగరెట్లలో గంజాయి పొడిని కూర్చుకుని, కాలుస్తూ మత్తులో జోగుతున్నట్లుగా తెలుస్తుంది.

# గుడి బయటే రాజన్న దర్శనం

## సిద్ధమైన రథం, స్క్రీన్



**టీ మీడియా , అక్టోబర్ 22 , వేములవాడ :** భక్తులకు వేములవాడ రాజన్న ప్రత్యక్ష దర్శనాలు దూరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గుండంలో స్నానాలు చేసి, తడి బట్టలతో రాజన్న దర్శనం, కోడె మొక్కులు చెల్లింపు నిలిపివేతకు అధికారులు గుట్టుచప్పుడు కాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తున్నది. ఈ మేరకు త్వరలోనే అధికారిక ఉత్తర్వులను విడుదల చేస్తారన్న ప్రచారం జరుగుతున్నది. గుడిబయట ప్రచార రథం, ఎల్‌ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేయడం ఈ అనుమానాలకు బలం చేకూర్చుతున్నది. అధికారులు మాత్రం భక్తులకు ఎలాంటి స్పష్టతనివ్వడంలేదు. వచ్చే ఏడాది జనవరిలో సమ్మక్క సారలమ్మ జాతర ఉంది.ఈ జాతరకు వెళ్లేముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీ. కానీ ఆలయ అభివృద్ధి పేరిట దాగుడు మూతలు ఆడుతున్న ప్రభుత్వం, అధికారులు గుడి మూసివేత, భక్తులకు దర్శనాల నిలిపివేతపై రకరకాలుగా ప్రకటనలు ఇస్తున్నది. దీంతో భక్తులంతా గందరగోళానికి గురవుతున్నారు. తాజాగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శృంగేరి పీఠం ఉత్తరాధికారి విధుశేఖరభారతి గత శని, ఆదివారాల్లో ఆలయాన్ని పరిశీలించారు.రాజన్న దర్శనాలు నిలిపివేయకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని స్వామీజీ సూచించినట్టు తెలుస్తున్నది.కానీ ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా దర్శనం కల్పిస్తామని పేర్కొంటూ.. ఇటీవల దేవాదాయశాఖ ప్రకటన విడుదల చేసింది. ఎల్‌ఈడీ స్క్రీన్‌లో మూల విరాట్‌ను ఎలా చూపిస్తారంటూ పూజారులు ప్రశ్నించడంతో అధికారులు వెనక్కి తగ్గినట్టు తెలుస్తున్నది. ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా స్వామివారి సన్నిధిలో జరిగే చతుష్కాల పూజలను ప్రత్యక్ష ప్రసారం చేస్తామని ఓ అధికారి తెలిపారు. దేవాలయ అభివృద్ధి పేరిట సర్కారు, అధికారులు కొనసాగిస్తున్న సస్పెన్స్, అస్పష్టత నిర్ణయాలు, విరుద్ధమైన ప్రకటనలు, భక్తులకు ఏర్పడుతున్న ఇబ్బందుల వంటి అంశాలను ఎండగడుతూ మూతలు!' శీర్షికన ఈ వివిధ రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు జరిగాయి. రెండు రోజులు సైలెంట్‌గా ఉన్న దేవాలయ అధికారులు, మళ్లీ పాత పంథానే అనుసరిస్తున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


### అధికారుల నోట.. పూటకోమాట

ఆలయ విస్తరణ పేరిట ప్రభుత్వ పెద్దలు, అధికారులు దోబుచులాట ఆడుతున్నారన్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దర్శనాలు, గుడిమూసివేత వంటి అంశాలపై అస్పష్టమైన ప్రకటనలు వెలువడటంతో భక్తులు అయోమయానికి గురవుతున్నారు. రాజన్న ఆలయంలో నిత్యం నిర్వహించే కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజ, కుంకుమ పూజ, నిత్య కల్యాణం, చండీహోమం తదితర పూజా కార్యక్రమాలను ఈ నెల 11 నుంచి భీమేశ్వరస్వామి ఆలయం వద్ద నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్టుగా అదే రోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో దేవాలయ అధికారులు పేర్కొన్నారు.అదేరోజు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భీమేశ్వరస్వామి ఆలయంలో స్వయంగా కోడెమొక్కులు చెల్లించి పూజలను అధికారికంగా ప్రారంభించినట్టు చెప్పారు.ఈ నెల 12 నుంచి శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో దర్శనాలను నిలిపివేసున్నట్టు దేవాలయ అధికారులు అధికారికంగా ప్రకటించారు. వీటిపై విమర్శలు రావడంతో ప్రధాన ఆలయంలో నిత్య కైంకర్యాలు, చతుష్కాల పూజలు ఆలయ అర్చకులతో యథావిధిగా నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. అన్ని రకాల మొక్కులు ఇప్పుడు స్వామి వారి సన్నిధిలోనే జరుగుతుండగా ప్రచార రథం తెరపైకి ఎందుకొచ్చిందనేది ఎవరికీ అంతుపట్టడంలేదు.ఈ రథంలోని ప్రతిమల వద్దే మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఆలయంలోని రాజన్నను ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశం లేకుండా చేస్తారేమోనని భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. అసలు ఆలయంలో ఏయే అభివృద్ధి పనులు నిర్వహిస్తారు? రూపురేఖలను ఏ మేరకు మార్చుతారు? అందుకు ప్రణాళికలు ఏంటి? ప్రణాళికలకు పీఠాధిపతుల ఆమోదం ఉన్నదా? పనులు ఎప్పుడు మొదలు పెడుతారు? ఆలయం మూసివేస్తారా? ఎప్పుడు మూసివేస్తారు? ఒకవేళ మూసివేస్తే ఎంతకాలం మూసివేస్తారు? అనే సందేహాలపై ప్రభుత్వం, అధికారుల నుంచి స్పష్టతలేదు.

# ఇద్దరు సంతానం నిబంధనకు చెక్

## త్వరలోనే ఆర్డినెన్స్

**టీ మీడియా , అక్టోబర్ 22 , హైదరాబాద్ బ్యూరో :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉంటే ?పోటీ చేయరాదన్న నిబంధన తొలగింపు ప్రక్రియ ?వేగంగా సాగుతోంది. గురువారం కేబినెట్‌లో తుది నిర్ణయం తీసుకొని ఆర్డినెన్స్ జారీ చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. చట్టసవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోద ముద్ర వేస్తే రానున్న పంచాయతీ ఎన్నికల్లోనే ఈ నిబంధన అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.




### వారికి మార్గం సుగమం

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరికి మించి సంతానం ఉన్న వారు కూడా పోటీ చేసేందుకు మార్గం సుగమం కానుంది. పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణపై ?గురువారం జరిగే కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని? ఈనెల 16న నిర్ణయం తీసుకున్న? మంత్రివర్గం చట్టసవరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించింది. ఈమేరకు పంచాయతీరాజ్, పురపాలక శాఖలు కేబినెట్ సమావేశంలో పెట్టేందుకు ప్రతిపాదనలు సమర్పించాయి. ఫైల్?పై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు.

### ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ చేయాలని

ఈ ఫైల్?పై ముఖ్యమంత్రి సంతకం చేస్తే ?ఈ గురువారం కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి చట్టసవరణకు నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరగడం లేదు. ఈ కారణంగా ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని కేబినెట్ ఆమోదించిన తర్వాత ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపించనున్నారు. గవర్నర్ ఆమోద ముద్ర వేస్తే ?రానున్న పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లోనే దీనిని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

### మళ్లీ నోటిఫికేషన్? ఇవ్వాలి

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలను ఎస్ఈసీ నిలిపివేసింది. కోర్టుల సూచనల మేరకు ?ఒకవేళ పాత రిజర్వేషన్ల ప్రకారం వెళ్లాలని ప్రభుత్వం భావిస్తే మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ అలా జరిగితే ఇద్దరు పిల్లల నిబంధన కూడా తొలగించే అవకాశం ఉంది. ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయరాదన్న నిబంధన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 30 ఏళ్లుగా అమల్లో ఉంది. కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేందుకు 1995లో ఉమ్మడి రాష్ట్రంలో ఈ నిబంధనను ప్రవేశపెట్టారు.

### కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం

గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిబంధన తొలగిస్తూ చట్ట సవరణ చేశారు. తెలంగాణలోనూ ఆ నిబంధనను ఎత్తివేయాలని ఈనెల 16న కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ, సంతానోత్పత్తి రేటు, ప్రజల నుంచి వస్తున్న వినతులు తదితర వివరాల ఆధారంగా పంచాయతీరాజ్, పురపాలక శాఖలు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాయి. గురువారం కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.



## ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

**టీ మీడియా,అక్టోబర్22,ధర్మారం:**

యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పత్తిపాక గ్రామంలో బుధవారం కొమరం భీమ్ చిత్రపటానికి పూల మాల వేసి జయంతి వేడుకలు ఘనంఘానిర్వహించారు.ఈ సందర్భంగా యువశక్తి యూత్ వెల్ఫేర్అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వేగోళం రిషి మాట్లాడుతూ.1901 లో అక్టోబర్22రోజునఆదిలాబాద్ జిల్లాకొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోనిసంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరంచిన్నూ,తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడు అనిభారత స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైనదని,ఆదివాసీల ఉత్కంఠ,ప్రగతి కోసం చేసిన పోరాటాలు,కొన్ని శతాబ్దాల కాలం గడిచినా చరిత్రలో చోటు పొందలేకపోయారని తెలంగాణలో కొమరం భీమ్ జీవిత చరిత్ర గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచిందని భీమ్ మాటల్లో జల్ జంగిల్ జమీన్ అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిభీం భించాయనితన బాల్యం పేదరికం,సామాజిక అన్యాయంతో నిండింది అని, భీమ్ఎన్నో అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొన్నాడు అనినిజాం పాలనలో అడవి అధికారులు,జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారని,తన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించిందని అక్కడి నుండితన ప్రజా పోరాటం ప్రారంభించాడు అని అన్నారు..

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బద్దం రవీందర్, అన్నడ మైపాల్ వెంకటేష్, కొమురయ్య, ఎల్లయ్య,మహేందర్,వంశీ రెడ్డి, మధుచారి,శంకర్ కీర్తన్ , యువశక్తి యూత్ ప్రధాన కార్యదర్శి రాకేష్ నితిన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఏ బకాయిలు

# జీపీఎఫ్ ఖాతాల్లోకి

### నగదు రూపంలో చెల్లింపులు

**టీ మీడియా, అక్టోబర్ 22, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు గత సంవత్సరం జనవరి 1 నుంచి 3.64 శాతం మేర డీఏ (కరవు భత్యం) మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఈ విషయంపై ప్రకటన చేసిన విషయం తెలిసిందే. డీఏ ఉత్వర్వులు దీపావళి నాడు విడుదల అయ్యాయి. డీఏ బకాయిలకు సంబంధించి చెల్లింపుల విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై ఉద్యోగులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో ఆ జీవోను సవరిస్తూ తిరిగి మంగళవారం రాత్రి మళ్లీ ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. డీఏ బకాయిల చెల్లింపునకు సంబంధించి ఈ సవరణలు చేశారు. ఈ డీఏ ఇవ్వడంతో ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతి నెలా అదనంగా వచ్చే నగదును 2025 అక్టోబరు 1 నుంచి వర్తించేలా చేయడంతో పాటు దీన్ని జీతంతో కలిపి ఇస్తారు. నవంబరు 1న ఉద్యోగులకు ఇచ్చే జీతంతోను, పెన్షనర్లకు ఇచ్చే



పింఛన్‌తోనూ ఈ ప్రయోజనం నగదు రూపంలో నేరుగా లభిస్తుంది. పెన్షనర్లకు కూడా ఈ మేరకు పెంపు వర్తిస్తుంది. 2006లో సవరించిన యూజీసీపే స్కేలు పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ ప్రస్తుతం ఉన్న 230 నుంచి 239 శాతానికి పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2016 యూజీసీ పేస్కేలు ప్రకారం జీతాలు పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ 46 నుంచి 50 శాతానికి పెంచారు. పెన్షనర్లకూ ఇదే వర్తిస్తుంది.

### బకాయిల చెల్లింపులు ఇలా

2024 జనవరి 1 నుంచి 2025 సెప్టెంబరు నెలాఖరు వరకు ఉన్న డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలకు 3 విడతలుగా జమ చేస్తారు. తొలి జీవోలో పదవీ విరమణ సమయంలో చెల్లిస్తామని పేర్కొనారు. తాజాగా సవరించిన జీవోలో జీపీఎఫ్ అకౌంట్?లకు జమ చేస్తామని స్పష్టం చేశారు.
బకాయిల్లో 10% 2026 ఏప్రిల్‌లో చెల్లిస్తారు. పాత పెన్షన్ పథకంలో ఉన్న ఉద్యోగులందరికీ ఈ మొత్తం జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేస్తారు. సీపీఎస్ ఉద్యోగులు, ప్రజా రవాణాశాఖ ఉద్యోగులు వారి ప్రాన్ అకౌంట్?ల్లో వేస్తారు. ప్రభుత్వ వాటా సొమ్ము కూడా ఆ ఖాతాలకు చేరుస్తారు. ఈపీఎస్-95 కింద ఉద్యోగులకు ఆయా నిబంధనల ప్రకారం చెల్లిస్తారు. మిగిలిన 90% బకాయిల మొత్తం 3 సమాన విడతల్లో పై పద్ధతిలోనే జీపీఎఫ్ ఖాతాలకు చెల్లిస్తారు. అయితే వీటికి సంబంధించిన ఈ చెల్లింపులు 2026 ఆగస్టు, 2026 నవంబరు, 2027 ఫిబ్రవరి నెలల్లో ఉంటాయి. సీపీఎస్ ఎంచుకున్న ఉద్యోగులకు మాత్రం ఈ బకాయిలు మూడు విడతల్లో నగదు రూపంలో చెల్లిస్తారు.
పెన్షనర్లకు 2024 జనవరి 1 నుంచి 2025 సెప్టెంబరు 30 వరకు రావాల్సిన కరవు భత్యం బకాయిలను 3 విడతల్లో చెల్లిస్తారు. 2026 ఏప్రిల్ నెలలో బకాయిల్లో 10% చెల్లిస్తారు. మిగిలిన 90 శాతాన్ని 2026 ఆగస్టు, 2026 నవంబరు, 2027 ఫిబ్రవరి నెలల్లో 3 సమాన వాయిదాల్లో చెల్లిస్తారు. మొదటి జీవోలో 12 సమాన వాయిదాల్లో 2027-28 ఆర్థిక సంవత్సరంలో చెల్లిస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత మార్పులు చేశారు.

# మా నాన్న రాజకీయ జీవితం ముగిసినట్లే

### - సిద్ధరామయ్య కుమారుడు



**టీ మీడియా, అక్టోబర్ 22, బెంగళూరు :** కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై రాజకీయ వేడి కొనసాగుతోన్న వేళ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తండ్రి రాజకీయ జీవితం చివరి దశలో ఉందని బాంబు పేల్చారు. అంతేకాకుండా కర్ణాటకలో కాంగ్రెస్ నాయకత్వాన్ని నడిపించేందుకు సతీశ్ ఝర్కిహొళి అర్హుడంటూ సీఎం మార్పుపై సంకేతాలు ఇచ్చారు. బెళగావి జిల్లాలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న యతీంద్ర సిద్ధరామయ్య, ఈ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇది కాస్తా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### ముఖ్యమంత్రి మార్పును ఉద్దేశించే వ్యాఖ్యలు

మరోవైపు యతీంద్ర వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పును ఉద్దేశించే ఆయన ఇలా మాట్లాడి ఉంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సిద్ధరామయ్య తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపడుతారనే ప్రచారం వేళ సతీశ్ పేరు తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై సిద్ధరామయ్య గానీ, కాంగ్రెస్ పార్టీ గానీ ఇంకా స్పందించలేదు.

### ఎన్నికల నాటి నుంచి

రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం సాగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే నమ్ముతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేయడంతో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య చెబుతున్నారు. 2023 ఎన్నికల తర్వాత నాకు రెండోసారి ముఖ్యమంత్రి పదవి దక్కదని అంచనా వేశారని, కానీ నేనే సీఎం అయ్యానని తెలిపారు. రానున్న రెండున్నరేళ్లకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని, ఇందులో ఎవరికీ సందేహం అవసరం లేదని తేల్చి చెప్పారు. నాయకత్వ మార్పు, మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య వెల్లడించారు.

### పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయం

మరోవైపు తన చేతుల్లో ఏమీ లేదని, కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని డీకే శివకుమార్ అంటున్నారు. తనకేం తొందరలేదని, తన తలరాత ఏంటో తనకు తెలుసునని చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి సంబంధించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ క్రమంలోనే సీఎం మార్పుపై ఇప్పటికీ పలు ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. అయితే సిద్ధరామయ్యను గద్దె దించితే పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయపడుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## బిహార్ ఎన్నికల్లో..

# మోదం-ఖేదం

### మహా సీట్ల కుంపటి



**టీ మీడియా, అక్టోబర్ 22, ఢిల్లీ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలపై ఫుల్ క్లారిటీ వచ్చేసింది. రాష్ట్రంలో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా, 255 చోట్ల అభ్యర్థులను బరిలోకి దింపామని విపక్ష ఇండియా (మహా గఠ్?బంధన్) కూటమి ప్రకటించింది. అంటే 12 సీట్లలో విపక్ష కూటమిలోని మిత్రపక్షాలు పరస్పరం ఢీకొంటున్నాయి. వీటిలో కేవలం 4 చోట్ల మిత్రపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం ఉంది. ఈ నాలుగు సీట్లలో స్నేహపూర్వక పోటీకి సిద్ధమవుతున్నాయి. దీంతో 8 సీట్లలో మహాకూటమి పార్టీలు తలపడం ఖాయమైంది. ఈ క్రమంలో ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికకు ఇదే దర్పనమని రాజకీయ పండితులు అంటున్నారు. పలుచోట్ల కాంగ్రెస్-సీపీఐ, కాంగ్రెస్-ఆర్‌జేడీ అభ్యర్థులు తలపడుతున్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ నుంచి బరిలోకి దిగిన నలుగురు అభ్యర్థులు చివరి నిమిషంలో నామినేషన్లు విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఈ పరిణామం ఆయనకు పెద్ద తలనొప్పిగా మారింది. మరోవైపు అధికార ఎన్‌డీఏ కూటమి రెబల్స్‌తో నామినేషన్లు విత్‌డ్రా చేయించింది. తద్వారా కూటమిలోని పార్టీల నడుమ ఓట్ల చీలిక జరగకుండా జాగ్రత్తపడింది. ఈనేపథ్యంలో ఎన్నికల సంగ్రామంలో ఏ కూటమి ముందంజలో నిలిచింది? అసమ్మతిని ఎన్‌డీఏ కూటమి పెద్దలు ఎలా హ్యాండిల్ చేశారు? విపక్ష మహా గఠ్?బంధన్?లో పగుళ్లకు దారితీసిన కారణాలు ఏమిటి ? ఈ కథనంలో చూద్దాం.

### ఆర్‌జేడీ ఆధిపత్య ధోరణి

మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్‌కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) తన పంతాన్ని నెగ్గించుకుంది. విపక్ష ఇండియా కూటమిలో అత్యధిక అసెంబ్లీ సీట్లు ఈ పార్టీయే దక్కించుకుంది. 143 స్థానాల్లో ఆర్‌జేడీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రాష్ట్రంలోని మొత్తం 243 స్థానాల్లో ఇది దాదాపు 59 శాతానికి సమానం. ముస్లిం-యాదవ్ ఓటు బ్యాంకునే మరోసారి ఆర్‌జేడీ నమ్ముకుంది. తమకు ఆ రెండు వర్గాల మద్దతు లభించి తీరుతుందనే నమ్మకంతో మెజారిటీ సీట్లలో బరిలోకి దిగింది. అయితే ఆర్‌జేడీ ఆధిపత్య ధోరణి ఇండియా కూటమిలోని పలు మిత్రపక్షాలకు నచ్చడం లేదని సమాచారం. అందుకే పలుచోట్ల ఆర్‌జేడీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ నేతలు నామినేషన్లు వేశారు. ఆయా చోట్ల ఆర్‌జేడీ ఓట్లను ఈ పార్టీలు చీలిస్తే, ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల విజయ అవకాశాలు పెరిగిపోతాయి. ఆర్‌జేడీ మాత్రం ఈ అంశాన్ని తేలిగ్గా తీసుకుంటోంది. కొన్నిచోట్ల మిత్రపక్షాలతో తమకు స్నేహపూర్వక పోటీ ఉంటుందని చెప్పుకుంటోంది.

### ఇండియా కూటమికి ఇవీ సవాళ్లు

విపక్ష ఇండియా కూటమిలో ఆర్‌జేడీకి 143 సీట్లు, కాంగ్రెస్‌కు 61, వామపక్షాలకు 33, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ)కి 15, ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ (ఐఐపీ)కి 3 సీట్లను కేటాయించారు. 143 ం 61 ం 33 ం 15 ం 3 = 255 సీట్లు అవుతాయి. కానీ రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 243 సీట్లే ఉన్నాయి. ఈ లెక్కన 12 సీట్లలో విపక్ష కూటమిలోని మిత్రపక్షాలు పరస్పరం ఢీకొంటున్నాయి. కొన్ని చోట్ల కాంగ్రెస్, సీపీఐ-ఎంఎల్ అభ్యర్థులు ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నారు. మరికొన్ని చోట్ల కాంగ్రెస్, ఆర్‌జేడీ అభ్యర్థులు తలపడుతున్నారు. ఇంకొన్ని చోట్ల ఆర్‌జేడీ, వీఐపీ పార్టీ అభ్యర్థులు ఢీకొంటున్నారు. అయితే 4 స్థానాల్లో స్నేహపూర్వక పోటీకి ఇండియా కూటమి పార్టీల మధ్య సయోధ్య కుదిరిందని సమాచారం. నర్కటియాగంజ్, వైశాలి, రాజపకర్, రోసెరా, బచ్వారా, కహల్గావ్, బిహార్‌షరీఫ్, సికందరా అనే 8 స్థానాల్లో మాత్రం ఇండియా కూటమి పార్టీల అభ్యర్థులు పరస్పరం ఢీకొనబోతున్నారు గయ, ముంగేర్, బంకా, సివాన్ వంటి జిల్లాల్లో ఆర్‌జేడీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నామినేషన్లు వేశారు. ఈ స్థానాల్లో కాంగ్రెస్ క్యాడర్ బలంగా ఉంది. మిత్రపక్షం నుంచి పోటీ ఎదురుకావడం ఆర్‌జేడీకి నెగెటివ్‌గా మారొచ్చు. వామపక్ష పార్టీల్లో సీపీఐ-ఎంఎల్ 21, సీపీఐ 8, సీపీఎం 4 సీట్లు పొందాయి. గయ, సివాన్, అరా, జెహానాబాద్ వంటి స్థానాల్లో బలమైన వామపక్ష అభ్యర్థులు ఉన్నారు. వారికి కార్మికవర్గం మద్దతు ఉంది. అయితే ఈ జిల్లాల్లో ఆర్‌జేడీపై వ్యతిరేక భావన ఎక్కువగా ఉంది. ఈ అంశం వామపక్షాల ఓటుబ్యాంకుకు చిల్లుపెట్టే ముప్పు ఉంది. ఉత్తర బిహార్ ప్రాంతంలోని నిశాద్ సామాజిక వర్గంలో వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేశ్? సాహ్నికి మంచి పేరుంది. అయితే ఆయన డిప్యూటీ సీఎం పదవిని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశం ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు ఏమాత్రం నచ్చడం లేదు. అయినప్పటికీ నిశాద్ సామాజిక వర్గం మద్దతు కోసం ఆయన్ను కూటమిలో నిలుపుకున్నాయి. పలు అసెంబ్లీ స్థానాల్లో ఆర్‌జేడీ అభ్యర్థులకు వ్యతిరేకంగా వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ నేతలు నామినేషన్లు వేశారు. దీనివల్ల ఆయా చోట్ల ఆర్‌జేడీ విజయావకాశాలు తగ్గే ఛాన్స్ ఉంది. ఇండియా కూటమిలో ఉన్న ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించింది. ఝార?ండ్ సరిహద్దుల్లో ఉన్న కతిహార్, బంకా, జముయ్ వంటి అసెంబ్లీ స్థానాలను ఆ పార్టీ ఆశించిందని సీనియర్ జర్నలిస్ట్ రవి ఉపాధ్యాయ తెలిపారు. కానీ వాటిని ఇచ్చేందుకు ఆర్‌జేడీ తిరస్కరించిందన్నారు. దీంతో జేఎంఎం సైలెంట్ మోడ్‌లో ఉండిపోయిందని చెప్పారు. ఝార?ండ్ బార్డర్‌లోని అసెంబ్లీ స్థానాలపై జేఎంఎంకు బలమైన పట్టు ఉందని ఆయన పేర్కొన్నారు. ఆయా చోట్ల జేఎంఎం సహకారం లభించకుంటే, ఆర్‌జేడీ, ఇతర మిత్రపక్ష అభ్యర్థుల గెలుపు ఛాన్స్‌లు తగ్గిపోతాయన్నారు. జేఎంఎంకు సీట్లు ఏవీ ఇవ్వకపోడం అనేది, భవిష్యత్తులో ఝార?ండ్‌లో కాంగ్రెస్, ఆర్‌జేడీ పార్టీల ఎదుట రాజకీయ సవాళ్లు నిలిచే ముప్పు ఉంటుందని రవి ఉపాధ్యాయ విశ్లేషించారు.

### ఆర్‌జేడీకి గెలుపు అవకాశాలు తక్కువే

ఆర్‌జేడీ తన పంతాన్ని నెగ్గించుకుంది. ఎక్కువ సీట్లలో అది పోటీ చేస్తున్నప్పటికీ, దానికి మిత్రపక్షాల మద్దతు లేదు. ఈ ఒంటరితనం ఆర్‌జేడీకి మైనస్ పాయింటుగా మారొచ్చు. 143 సీట్లలో కాంగ్రెస్, వామపక్షాలు, వీఐపీ పార్టీల ఓట్లు ఆర్‌జేడీకి బదిలీ కావడం అంత ఈజీ విషయం కాదు. ప్రత్యేకించి సీమాంచల్ ప్రాంతంలో ఆర్‌జేడీ పట్టు సడలింది. అక్కడ దానికి రెబల్స్ బెడద ఎక్కువగా ఉంది. ఆర్‌జేడీ అభ్యర్థులకు ఎన్‌డీఏ అభ్యర్థుల కంటే మిత్రపక్ష అభ్యర్థుల నుంచే ఎక్కువ పోటీ ఎదురుకావచ్చు. ఫలితంగా ఆర్‌జేడీ పోటీచేసే స్థానాల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు అవకాశాలు పెరుగుతాయి' అని రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ రాజీవ్ రంజన్ సింగ్ పేర్కొన్నారు.

### ప్రజాతీర్పుపై తీవ్ర ఉత్కంఠ

యువజన సంక్షేమం, ఉపాధి అవకాశాలు అంటూ ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో కుల సమీకరణాలపైనా ఇండియా కూటమి ఫోకస్ చేస్తోంది. మరోవైపు ఎన్‌డీఏ కూటమి అభివృద్ధి, సుస్థిరత అనే అంశాలను నినాదంగా మార్చుకుంది. రాష్ట్ర వికాసం కోసం మళ్లీ తమ కూటమినే గెలిపించాలని బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ నేతలు ఓటర్లను కోరుతున్నారు. తొలి ఎన్నికల్లో సత్తాను చాటుకోవాలని జన్ సురాజ్ పార్టీ ఉవ్విళ్లూరుతోంది. ఈఎన్నికల్లో బిహార్ ప్రజలు ఎవరి వైపు నిలుస్తారు? ఎలాంటి తీర్పు ఇస్తారు? అనేది తెలియాలంటే ఇంకొన్ని వారాలు వేచి చూడాల్సిందే

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
T MEDIA
epaper,www.tmedia.net.in YouTube facebook

# తెలంగాణపై అల్పపీడన ప్రభావం

### - నాలుగు రోజులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు



**టీ మీడియా, అక్టోబర్ 22, హైదరాబాద్ బ్యూరో :** అగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇవాళ తీవ్ర అల్పపీడనంగా బలపడినట్లు హైదరాబాద్? వాతావరణ కేంద్రం తెలిపింది. అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోనాలుగురోజులపాటు ఉరుములుమెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారి ధర్మరాజు వెల్లడించారు. ఈ నెల 24, 25 తేదీల్లో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఆయన తెలిపారు.

#### ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు పడుతున్నాయని వాతావరణశాఖ వెల్లడించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని తెలిపింది. రాగల 12 గంటల్లో ఇది మరింత బలపడి వాయిగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావం దక్షిణ తెలంగాణ జిల్లాల్లోని నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట్ జిల్లాలపై ఉంటుందని వివరించింది.

#### ఆ రెండు రోజులు భారీ వర్షాలు

దక్షిణ తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసినప్పటికీ 24 తేదీన ఉమ్మడి మహబూబ్?నగర్, వికారాబాద్, సంగారెడ్డి ప్రాంతాల్లో భారీ వర్ష సూచన ఉండే అవకాశం ఉందని ఐఎండీ అధికారి ధర్మరాజు తెలిపారు. 24, 25 తేదీల్లో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో పలు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. నైరుతి రుతుపవనాలు విరమణ సమయంలో ఈశాన్యగాలుల రాష్ట్రంలో ప్రవేశిస్తుంటాయని తెలిపారు. ఇవి పూర్తిస్తాయిలో విస్తరిస్తున్నాయని అన్నారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్?లో తుపానులు ఎక్కువగా ఏర్పడే అవకాశాలుంటాయని చెప్పారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో అల్పపీడనంగా కొనసాగుతున్న ప్రాంతం గుర్తింపదగ్గ అల్పపీడనంగాను తరువాత రాగల 12 రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయని అన్నారు.

#### రాష్ట్రంలో చలితీవ్రత పెరిగే అవకాశం

ప్రస్తుతం చలి తీవ్రత క్రమేపీ పెరుగుతోందని ఐఎండీ తెలిపింది. నవంబర్? రెండో వారం నుంచి చలి తీవ్రత గణనీయంగా పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం పొడిబారిన వాతావరణంతో పాటు ఎండతీవ్రత కూడా కొనసాగుతోందని చెప్పింది. స్థానికంగా ఏర్పడే క్యూములోనింబస్ మేఘం వల్ల మధ్యలో వర్షాలు కురుస్తున్నాయని వివరించింది. చలి తీవ్రత సాధారణంగా ఉత్తర తెలంగాణలో కనిపిస్తుందని ఐఎండీ అధికారి తెలిపారు. ఈ ఏడాది దక్షిణాది జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదవ్వడాన్ని పరిశీలించవచ్చని అన్నారు. చలి తీవ్రత కూడా ఉత్తర భాగంలోనే అధికంగా ఉంటుందని వివరించారు.

## ప్రకాశం జిల్లాలో...

# గోవా మద్యం

### రహస్యంగా తరలిస్తున్న అక్రమార్కులు

**టీ మీడియా, అక్టోబర్ 22 ప్రకాశం :** అన్నమయ్య జిల్లా ములకలచెరువులో నకిలీ మద్యం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ప్రకాశం జిల్లాలోనూ ఎక్సైజ్‌శాఖ అధికారులు మద్యం దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఎక్కడా కూడా జిల్లాలో నకిలీ ఆనవాళ్లు కనిపించలేదు. అయితే ఇతర రాష్ట్రాల నుంచి మాత్రం అక్రమంగా మద్యాన్ని తీసుకొస్తున్నారని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. తక్కువ ధరకు లభించే మద్యాన్ని తీసుకొచ్చి ఇక్కడ అమ్మకాలు సాగిస్తూ కొందరు జేబులు నింపు కొంటున్నారని వివరిస్తున్నారు. గోవా, కర్ణాటక నుంచి వచ్చే రైళ్లను అక్రమార్కులు మద్యం రవాణాకు వినియోగించుకుంటున్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రకాశం ప్రాంతం నుంచి రాకపోకలు సాగించే అమరావతి, హుబ్లీ తదితర రైళ్లల్లో మద్యం సీసాలను గోతాముల్లో నింపుకొని తీసుకొస్తున్నారు. కేసుల పరంగా చూస్తే జిల్లాలో పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోనే ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ ఏడాది కంభంలో అయిదు కేసులు నమోదు కాగా, గిద్దలూరులో మూడు, మార్కాపురంలో రెండు కేసులు నమోదయ్యాయి. గత నెలలో మార్కాపురం రైలు నిలయంలో తనిఖీలు నిర్వహించగా, ఆటో స్టాండు వద్ద గోతంలో కట్టిన మద్యం సీసాలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ నుంచి తీసుకొచ్చిన మద్యాన్ని మూడు, నాలుగు రెట్లకు విక్రయిస్తున్నారు. ఏళ్లుగా మద్యం రవాణాలో పండిపోయిన కొందరు దీన్నే వృత్తిగా ఎంచుకుని అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే, దాడులు చేసి పట్టుకుంటున్నారు.

### శాంతిభద్రతలకు సమస్యగా ఈ దుకాణాలు :

జిల్లాలోని మద్యం గొలుసు దుకాణాల్లో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ప్రతి మద్యం దుకాణం పరిధిలో పదుల సంఖ్యలో దుకాణాలు నడుస్తున్నాయంటే ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కొన్ని గ్రామాల్లో ఈ దుకాణాలు శాంతిభద్రతలకు సమస్యగా మారాయి. కట్టడి చేయాల్సిన ఎక్సైజ్‌శాఖ అధికారులు నెలాఖరున కేసులు నమోదు చేసి మమ అనిపిస్తున్నారు.



**ఈ ఏడాది ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చిన మద్యంపై కేసులు**

నమోదైన కేసులు : 12
అరెస్టయినవారు : 11
స్వాధీనమైన సరకు : 193 లీటర్లు
జప్తు చేసిన వాహనాలు : 03

**గొలుసు దుకాణాలపై కేసులు**

నమోదైన కేసులు : 454
అరెస్టయినవారు : 457
మద్యం స్వాధీనం : 1,256 లీటర్లు
వాహనాల స్వాధీనం : 07

### రవాణాకు అడ్డుకట్టు వేస్తాం :

రైళ్లల్లో ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చే మద్యాన్ని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నట్లు ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్? హేమంత్ నాగరాజు తెలుపుతున్నారు. జిల్లా వారే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందినవారు రవాణా చేస్తూ పట్టుబడుతున్నారన్నారు. తనిఖీలు ముమ్మరం చేసి కట్టడి చేస్తామని ఆయన అన్నారు. మద్యం గొలుసు దుకాణాలను తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని హేమంత్? నాగరాజు స్పష్టం చేశారు. ప్రతి మద్యం దుకాణంలో వీటిని గుర్తించి పూర్తిగా లేకుండా చేస్తామన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యం

### మంత్రి వాకిటి శ్రీహరి- పర్యటనలు



**టీ మీడియా, అక్టోబర్ 22, ఆత్మకూరు :** మక్తల్ నియోజకవర్గంలో మంత్రి వాకిటి శ్రీహరి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కాచువార్ నుండి ఎడవల్లికి 3.8 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డును ?2.40 కోట్ల వ్యయంతో మరమ్మత్తు పనులను ప్రారంభించి ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో రాబోయే 15 రోజుల్లో కోర్టు ప్రారంభమవుతుందని, 3,600 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అవి పూర్తికాగానే మరో 3,000 ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని, పేదవారికి ప్రతిరోజు సన్నబియ్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలో 4,600 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని తెలిపారు. కేవలం మక్తల్ నియోజకవర్గంలోనే వరి రైతులకు 57 కోట్ల బోనస్ చెల్లించామని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఇప్పటికే రెండు లక్షల సంచులు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. 4,680 కోట్ల వ్యయంతో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని, మక్తల్ పట్టణంలో 35 ఎకరాల భూమిలో 250 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు మక్తల్, నారాయణపేట రహదారిని నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు అందేలా ప్రణాళిక, ప్రతి గ్రామంలో పశువుల దవాఖానలను, అన్ని మండలాల్లో 46 కోట్ల వ్యయంతో ప్లే గ్రౌండ్స్ ప్రజల ఆశీర్వాదంతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో “ఇద్దరు పిల్లల నిబంధన” ఎత్తివేతపై కేబినెట్ తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వచ్చే ఏడాది గుజరాత్ నుండి కాకుండా స్థానికంగా విత్తనాలు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 234 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.